# ప్రకృతి ప్రేమికుడు బాలు నాయక్ కు జాతీయ యంగ్ ఇండియన్ సేవ పురస్కారం

## వృత్తి ఉపాధ్యాయుడు....... ప్రవృత్తి సమాజ సేవ






కొత్తగూడెం , ఎన్ 45 న్యూస్ ,జాతీయ స్థాయిలో యంగ్ ఇండియన్ సేవా పురస్కార అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమం హైద్రాబాద్ నెహ్రూ ఆడిటోరియం నందు యంగ్ ఇండియన్ బ్లడ్ డోనర్స్ క్లబ్ ఫౌండర్ ప్రెసిడెంట్ జె. బి. బాలు నాయక్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవి పల్లి లో నివాసం ఉంటున్న ప్రకృతి ప్రేమికుడు పర్యావరణ పరిరక్షకుడు ఉపాధ్యాయుడు బాలు నాయక్ కు జాతీయ స్థాయిలో "యంగ్ ఇండియన్ సేవ పురస్కారం" జలమండలి మేనేజింగ్ డైరెక్టర్ అశోక్ రెడ్డి ఐఎఎస్ చేతుల మీదుగా అందజేసారు.బాలు నాయక్ చేస్తున్నా సామాజిక,పర్యావరణ పరిరక్షణకై చేస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందజేసారు.

ఈ కార్యక్రమంలో 'ద మిషన్' ఫౌండర్, సిఐ ఏడుకొండలు, టిజిఓ భద్రాద్రి జిల్లా అధ్యక్షులు సంగం వెంకట పుల్లయ్య, కొల్లి పాండేషన్ కల్పన,వెంకట రెడ్డి, ఆదిత్య శ్రీరామ్, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు .

# 575 పైగా మార్కులు సాధించిన ...

# పదవ తరగతి పద్మశాలి విద్యార్థులకు ఘన సన్మానం



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి, పెర్క.నీరజ్(ఎన్ 45 న్యూస్):పదవ తరగతి లో 575 మార్కులు సాధించిన పద్మశాలి విద్యార్థిని విద్యార్థులను ప్రోత్సహించాలనే లక్ష్యంతో ఘన సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు పద్మశాలి పెద్దపల్లి జిల్లా సంఘం అడక్ కమిటీ చైర్మన్ వలస నీలయ్య తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాలలో పదవ తరగతిలో చక్కటి ప్రతిభ కనబరిచిన విద్యార్థుల వివరాలను సేకరించి వారిని ఘనంగా సన్మానించి ముందు ముందు మరింత ఉన్నత లక్ష్యంతో చదివి చక్కటి స్థానాలలో ఉండాలనే సంకల్పంతో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. 575 పైగా మార్కులు సాధించిన విద్యార్థులు తమ పూర్తి సమాచారాన్ని పద్మశాలి సంఘం పెద్దపల్లి ఇంచార్జ్ బూర్ల లక్ష్మి నారాయణ, 85004 73999 డివిఎస్ మూర్తి, 94401 90109 రామగిరి, కుమార్,9849609601 జూలపల్లి దేవసాని లక్ష్మీపతి,9441156 355, ధర్మారం మండల కన్వీనర్ కూరపాటి శ్రీనివాస్, 94405 55683, పాలకుర్తి కన్నం వెంకటేశం, 9848107399 సుల్తానాబాద్ మండల ఇన్చార్జ్ టౌన్ ప్రధాన కార్యదర్శి పేగడ పరుశరాములు, 9849 971057 ఓదెల పరుష రమేష్, 9553529111 అంతర్గాం శ్రీకాంత్, 991258 1003 మంథని భీముని వెంకటేశం 9912 056007 ఎన్టిపిసి టౌన్ హనుమ భద్రయ్య, 9704678960 8 ఇన్ లైన్ కాలనీ గుండేటి రాజేష్, 9949533734 అధ్యక్షులకు అందించాలని త్వరలోనే విద్యార్థులను పద్మశాలి సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో సన్మానించడం జరుగుతుందని తెలిపారు.

# కుల గణనతో అన్ని వర్గాల ప్రజలకు సమన్యాయం.

## –మండల కేంద్రం లో మోడీ కి పాలాభిషేకం.

## –మండల బిజెపి అధ్యక్షుడు నాయుం శ్రీనివాస్



బయ్యారం,ఎన్ 45 న్యూస్,స్వాతంత్రం వచ్చిన నాటి నుంచి **1956** లో కుల గణన చేసి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, అధికారంలో లేకపోయేసరికి కులగణన గుర్తుకొచ్చిందని బయ్యారం మండల బిజెపి అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ విమర్శించారు. శుక్రవారం మండల కేంద్రంలో మోడీ ప్రభుత్వం బీసీల పక్షాన ఉన్నదని, ప్రజల పక్షాన ఉండేందుకు కుల గణన సహాయ పడుతుందని,ఈ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని కొనియాడారు.రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన అంటూ స్పష్టమైన కులగణనను చేయలేదని కొన్ని కులాలను బీసీలను కలిపి బీసీలు గా అభివర్ణించారని దుయ్యబట్టారు.ఈ సందర్భంగా మోడీ చిత్రపటానికి నాయకులు పాలాభిషేకం నిర్వహించి కులగణన పారదర్శకతతో చేసి పరిపాలన అందరికీ అందే విధంగా కృషి చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తుమ్మల శ్రీనివాస్,నరేష్, మల్లేష్,ఉపేంద్ర,దాసరి క్రాంతి,కృష్ణ,కొరియాల చంద్రయ్య,ఈసం రామ్మూర్తి,ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు

# గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్ట

## ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న కోరం కుటుంబ సభ్యులు

టేకులపల్లి ఎన్ 45 న్యూస్- ఇల్లందు నియోజకవర్గం,టేకులపల్లి మండలం,కోయగూడెం గ్రామం నందు ఘనంగా నిర్వహిస్తున్నటువంటి గ్రామ దేవతల (బొడ్రాయి,ధ్వజ స్థంభం,ఆంజనేయ స్వామి,ముత్యాలమ్మ,) విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం ప్రారంభం సందర్భంగా గ్రామంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్య -లక్ష్మీ, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుడు కోరం సురేందర్-ఉమా దంపతులు పాల్గొని వేదపండితుల మంత్రోచ్చారణ మధ్య ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.







# రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం...






, ఇల్లందుఎన్ 45 న్యూస్– జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదేం వీరయ్య , ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ ఆధ్వర్యంలో శుక్రవారం ఇల్లందులో కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ ,రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ,రాష్ట్ర మంత్రుల, ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు . ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు దొడ్డ డానియల్ మాట్లాడుతు భావి తరాల భవిష్యత్ కోసం రానున్న రోజుల్లో రాహుల్ గాంధీ ని దేశ ప్రధానిని చేయాల్సిన ఆవశ్యకత మనపై ఉందని అన్నారు.. బలహీన వర్గాలకు రాజకీయ,విద్యా,ఉద్యోగ విషయాలలో అవకాశం రావాలంటే దేశ వ్యాప్త కులఘనన చేపట్టాల్సిందేనని మన ప్రియతమనేత రాహుల్ గాంధీ గత రెండు సంవత్సరాలుగా ఒక ఉద్యమంలా ప్రజల్లోకి తీసుకెళ్లడమే కాకుండా తెలంగాణ రాష్ట్రం లో అమలు చేయడానికి శ్రీకారం చుట్టిన నేపధ్యంలో కుల గణన విషయంలో తెలంగాణను అనుసరిస్తామని కేంద్రం చెప్పడం సంతోషంగా ఉందని దేశంలో అందరికంటే ముందు జన గణన కుల గణన చేసిన రాష్ట్రంగా తెలంగాణ గుర్తింపు పొందిందన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ మండల అధ్యక్షులు దొడ్డ డానియల్, పులి సైదులు, పట్టణ మండల కార్యదర్శిలు జాఫర్, కిరణ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సుదర్శన్ కోరి, సీనియర్ నాయకులు మదుగు సాంబమూర్తి, బొల్లా సూర్యం, చిల్లా శ్రీనివాస్, మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు, వార రవి, సయ్యద్ ఆజాం, అంకపాక నవీన్, ఉపాధ్యక్షులు సైదా మియా, ఐఎన్టీయూసీ నాయకులు మహబూబ్, నందకిషోర్, వచ్చా వెంకన్న, 24 వార్డుల ముఖ్యులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యువజన నాయకులు, మహిళా కమిటీ, బూత్ కమిటీ, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు